

కేసముద్రం: తాళ్లపూసపల్లిలో ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

- పేదలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చ జరపాలి..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్/కేసముద్రం, నవంబర్ 13 : సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12,13,14,15,16వ వార్డుల్లో, కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులు, గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. బతుకమ్మలు, బోనాలతో నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే అనేక పార్టీల నాయకులు వస్తారని, ప్రజలు వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. కరెంటు కోతలతో జనం అల్లాడిపోయారని అన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతనే గ్రామాలు, పట్టణాలు అన్నివిధాలా అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి రైతులకు 24 గంటల కరెంట్‌ను ఇస్తుంటే, కాంగ్రె స్ నాయకులు చులకనగా మాట్లాడుతున్నారని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటూ మోసంచేసే విధంగా మాట్లాడుతున్నారని, రైతులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను తీసుకొచ్చారని అన్నారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ పాలనాపగ్గాలు చేపట్టిన తర్వాత నిధులు, నియామకాలు, పేదప్రజల సంక్షేమం, వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పంట పెట్టుబడికి రూ.10వేలు, రైతు బీమా ద్వారా రూ.5 లక్షలు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాడని తెలిపారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్టు, ఆసరా వంటి పథకాలు పేదలకు ఆర్థికంగా ప్రయోజనం కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ర్టాల్లో రైతుబంధు, 24 గంటల విద్యుత్‌ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఐటీ కంపెనీలను స్థాపించడంతో రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. మహబూబాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, కౌన్సిలర్లు, కేసముద్రంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, రా ష్ట్ర నాయకులు రవిచందర్‌రెడ్డి, నీలం దుర్గేశ్, వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, సారయ్యా, యాదగిరి, నర్స య్యా, సుధాకర్ పాల్గొన్నారు.

# రెడ్యా లోకల్

- ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా..
- ఆపదలో ప్రజలకు అండగా ఉంటున్న..
- కేసీఆర్ పథకాలతో లబ్ధిపొందని ఇల్లు లేదు
- నాన్ లోకల్ అభ్యర్థులకు ఇక్కడ స్థానం లేదు
- గ్యారెంటీ లేనోళ్లు వస్తున్నరు జాగ్రత్త..
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట/ దంతాలపల్లి, నవంబర్ 13 : 'నేను లోకల్, డోర్నకల్ నియోజకవర్గ బిడ్డను.. ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా.. నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. నాన్ లోకల్ అభ్యర్థులకు ఇక్కడ స్థానం లేదన్నారు. సోమవారం ఆయన నర్సింహులపేట మండలంలోని జగ్గుతండా, గోపతండా, పెద్దనాగారం స్టేజీ, పెద్దనాగరం, వస్రంతండా, లోక్యతండా, అజ్మీరాతం డా, నర్సింహాపురంబంజర గ్రామాల పరిధిలోని అన్ని తండాల్లో, దంతాలపల్లి మండలం తూర్పుతం డా, దుంబ్బతండా, రామవరం, ఆగపేట, నిదానపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రాష్ర్టాన్ని కుక్కలు చింపిన విస్తరిగా చేస్తారని అన్నారు. వారి మాయలో నియోజకవర్గ ప్రజలు పడొద్దన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫ లాలు అందాయన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపదొచ్చినా అందుబాటులో ఉండి ఆదుకుంటున్నట్లు తెలిపారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం చేశానన్నారు. చివరి సారిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని, ఆశీర్వదించాలని కోరారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ సర్కారు కావాలో.., మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేశామని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామన్నారు. కార్యక్రమంలో నాయకుడు టేకుల యాదగిరెడ్డి, మండల అధ్యక్షుడు దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఎల్ మధుసూదన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సరోజాకిషన్‌నాయక్, నాయకులు శంకర్‌గౌడ్, రవి, నాయకీ, హోలి, లక్ష్మి, వంశీ, సంజీవరెడ్డి, కాలు, సర్వర్‌పాషా, ఖాజామియా, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



రెడ్యానాయక్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు, కార్యకర్తలు

- ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి
- మంత్రి ఎర్రబెల్లి తరఫున ప్రచారం
- లక్ష మంది సభకు వచ్చేలా ఏర్పాట్లు
- గులాబీమయమైన తొర్రూరు
- సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు



తొర్రూరులో తిరుపతిరెడ్డితో కలిసి సీఎం సభావేదికను పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

# నేడు తొర్రూరుకు కేసీఆర్

తొర్రూరు, నవంబర్ 13: బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్నారు. బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లకు పిలుపునివ్వనున్నారు. తొర్రూరు నుంచి మహబూబాబాద్‌కు వెళ్లే రహదారిలో ఆర్యభట్ట హైస్కూల్‌కు ఎదురుగా ఉన్న 10 ఎకరాల స్థలంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా ఆశీర్వాద సభలో మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. నియోజక వర్గ పరిధిలోని 6 మండలాల నుంచి సుమారు లక్ష మంది సభలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. సు మారు 35 వేల నుంచి 40 వేల వరకు కుర్చీలు వేసి, భారీ షామియానాలతో కూడిన ఏర్పాట్లను చేపట్టారు. సీఎం కేసీఆర్ వస్తుండడంతో ప్రభు త్వం నుంచి పలు రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారంతా ఉత్సాహంగా తొర్రూరు కు తరలివచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారు. సంక్షేమ పథకాలకు తోడు ఎన్నికల మ్యానిఫెస్టోలో నూతనంగా ఇచ్చిన హామీలను సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీలను వివిధ రకాల ఆకృతులతో హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. తొర్రూరు పట్టణమంతా గులాబీమయంగా మారింది. సభ వద్ద ఏర్పాట్లను మంత్రి దయాకర్‌రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను మంత్రి దయాకర్‌రావు ప్రజలకు వివరించనున్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



కొడకండ్లలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

- కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే మళ్లీ చీకట్లే
- భారీ మెజార్టీకి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి
- రేపు తొర్రూరులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు
- సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన
- ఎర్రబెల్లికి గుడికుంటవాసుల మద్దతు

పాలకుర్తి/దేవరుప్పుల/కొడకండ్ల, నవంబర్13: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో మంగళవారం నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు సల్లేరుపై నడకేనని అన్నారు. తాను కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించానన్నారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేయాలన్నదే తన ధ్యేయమని తెలిపారు. ఇప్పటి వరకు తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. భారీ మెజార్టీతో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ చీకట్లేనన్నారు. తొర్రూరులో మంగళవారం జరిగే కేసీఆర్ సభకు ఊర్లకు ఊర్లు తరలిరావాలని ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలకు ఓటడిగే హక్కు లేదని, వారిని జనం పట్టించుకోవడం లేదన్నారు. ఇక పాలకుర్తిలో అమెరికా పైసలు రాజ్యమేలుతున్నాయని, వాటికి ఆశపడ్డ కొందరు నాయకులు అటు పోతున్నారని, వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తన గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలన్నారు.

**మరోసారి ఆశీర్వదించండి**

కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేసి ఆశీర్వదించాలని మంత్రి దయా కర్‌రావు అన్నారు. నేడు తొర్రూరులో లక్ష మంది తో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు తెలి పారు. దళిత, గిరిజన, బీసీ బంధు వంటి పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని, కాళేశ్వరం నీటితో తెలంగాణను సస్యశ్యామలం చేశాడని, ఎన్నో పథకాలు తెచ్చి తెలంగాణ ప్రజలను సుభిక్షంగా ఉంచిన కేసీఆర్‌ను గెలిపించాలని అన్నారు. ఇవ్వాళ ఇక్కడ, రేపు ఎక్కడో తెలియని వాళ్లకు ఓటు వేద్దా మా, మీ కష్టసుఖాల్లో పంచుకుంటున్న నాలాంటి వాడికి ఓటు వేస్తారా ప్రజలు తేల్చుకోవాలని చెప్పారు. కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే అని, కరెంటు, నీటి కష్టాలు తప్పవని ప్రజలు గుర్తించాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను అవమానించిన కాంగ్రెస్‌ను పాతర పెడదామని, దళితులను కాలుతో తన్నిన రేవంత్‌కు, తలదన్నే లా జవాబు చెబుదామని, ఆ పార్టీని ఓడించి, ఆ అహంకారాన్ని అణచివేద్దామని ఎర్రబెల్లి అన్నారు.

**ఎర్రబెల్లికి మద్దతు పలికిన గుడికుంటవాసులు**

మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ఆయనకు తమ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు గుడికుంట తండావాసులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో మంత్రి ఎర్రబెల్లిని కలిశారు. వారికి గులాబీ కండువులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మల్లంపెల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోచేరారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యం మధు, జీబీ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు సభ్యుడు గుగులోత్ రామ్ చందర్, నాయకులు వీరన్న హనుమంతు, సురేశ్, యాకేశ్, రాకేష్, తదితరులు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకుడు, ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సిందే రామోజీ, పస్నూరి నవీన్‌కుమార్, తీగల దయాకర్, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీలు ధరావత్ జ్యోతి, నల్లా నాగిరెడ్డి, బస్వ సావిత్రి, టీఎస్‌ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, రైతు బంధు మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర రావు, ఎన్నికల పరిశీలకులు భానుకిరణ్, ఏఎంసీ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దేశగాని సతీశ్, కోటగిరి కుమార్, వల్లపురెడ్డి సుధీర్ రెడ్డి, చెంచు రాజిరెడ్డి, మిట్టపల్లి వీరస్వామి, బోయిని రమేశ్, మసురం వెంకట నారాయణ, పల్లాసుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వృకోధర్ రెడ్డి, ఏల సుందర్, చింత రవి, కొల్లూరు సోమ య్యా, కారుపోతుల భిక్షపతి, కొత్త జలేంధర్‌రెడ్డి, బబ్బొ రి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షు డు మాచెర్ల బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్, యూత్ మండల అధ్యక్షుడు నవీన్ నాయక్ ఉన్నారు.